# స్మృతిలో రమణీయతను తీసుకువచ్చే యుక్తులు.....19-3-88

తమ శ్రేష్ఠకర్మల విధి ద్వారా విధానాన్ని నిర్మాణం చేసేవారు, సదా సేవ యొక్క ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే పిల్లలకు ఈశ్వరీయసిద్ధాంతాల యొక్క గొప్పతనాన్ని వినిపిస్తూ విధాత అయిన బాప్‌దాదా అన్నారు :-

ఈరోజు విధాత, వరదాత అయిన బాప్‌దాదా తన యొక్క మాస్టర్ విధాత, వరదాతలైన పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డ విధాతగా కూడా అయ్యారు మరియు వరదాతగా కూడా అయ్యారు. దీనితో పాటు బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లల యొక్క కర్తవ్యం ఎంత గొప్పది! సంగమయుగి బ్రాహ్మణజీవితం ఎంత గొప్పది! బ్రాహ్మణాత్మలైన మీరు విధాత, వరదాతలతో పాటు విధి-విధాతలు కూడా. మీ యొక్క ప్రతి విధి సత్యయుగంలో ఏవిధంగా పరివర్తన అవుతుందో అది ఇంతకు ముందు చెప్పాను. ఈ సమయంలో చేసిన ప్రతి కర్మ యొక్క విధి భవిష్యత్తులో కూడా నడుస్తుంది కానీ ద్వాపరయుగం తర్వాత కూడా భక్తిమార్గంలో ఈ సమయం యొక్క శ్రేష్ఠకర్మల విధి భక్తిమార్గపు విధి అవుతుంది. పూజ్య రూపంలో కూడా ఈ సమయం యొక్క విధి జీవితం యొక్క శ్రేష్ఠవిధానం రూపంలో నడుస్తుంది మరియు పూజారి మార్గం అంటే భక్తిమార్గంలో కూడా మీ యొక్క ప్రతి విధి నీతి మరియు రీతి రూపంలో నడుస్తూ వస్తుంది. కనుక విధాత, వరదాతలు మరియు విధి - విధాతలు కూడా!

మీ మూల సిద్ధాంతం సిద్ధిని ప్రాప్తింపచేసుకునే సాధనంగా అవుతుంది. మూల సిద్ధాంతం ఏమిటంటే తండ్రి ఒక్కరే. ధర్మాత్మలు, మహానాత్మలు అనేకమంది కానీ పరమాత్మ ఒక్కరే. ఈ మూల సిద్ధాంతం ద్వారానే శ్రేష్ఠాత్మలైన మీకు బాబా ద్వారా ప్రాప్తించిన వారసత్వం సిద్ధి రూపంలో ప్రాప్తిస్తుంది. ప్రాలబ్ధం లభించడం అంటే సిద్ధిస్వరూపంగా అవ్వటం. ఎందుకంటే తండ్రి ఒక్కరే, ఇతర మహానాత్మలు లేదా ధర్మాత్మలు మీకు తండ్రి కాదు, సోదరీసోదరులు. వారసత్వం తండ్రి ద్వారా లభిస్తుంది కానీ సోదరుల ద్వారా లభించదు. ఈ ముఖ్య సిద్ధాంతం ద్వారా అర్ధకల్పం మీకు సిద్ధి ప్రాప్తిస్తుంది మరియు భక్తిలో కూడా భగవంతుడు ఒక్కడే అనే సిద్ధాంతమే సిద్ధిని పొందటానికి ఆధారమవుతుంది. భక్తి యొక్క ఆది ఆధారం కూడా ఒకే బాబా యొక్క శివలింగ రూపంలోనే ప్రారంభం అవుతుంది. దీనినే అవ్యభిచారిభక్తి అని అంటారు. భక్తిమార్గంలో కూడా తండ్రి ఒక్కరే అనే ఈ ఒక సిద్ధాంతం ద్వారానే సిద్ధి లభిస్తుంది. ఈవిధంగా మీ యొక్క మూల సిద్ధాంతాలు ఏవైతే ఉన్నాయో ఆ ఒక్కొక్క సిద్ధాంతం ద్వారా సిద్ధి ప్రాప్తిస్తూ ఉంటుంది. ఈ జీవితం యొక్క మూల సిద్ధాంతం - పవిత్రత. పవిత్రత యొక్క ఈ సిద్ధాంతం ద్వారా ఆత్మలైన మీకు భవిష్యత్తులో సిద్ధిస్వరూప రూపంలో ప్రకాశకిరీటం సదా ప్రాప్తిస్తుంది. దీనికి స్మృతిచిహ్నంగా డబల్‌కిరీటం చూపిస్తారు. మరియు భక్తిలో కూడా ఎప్పుడైతే యదార్ధంగా మరియు మనస్సుతో భక్తి చేసేవారు పవిత్రతను ముఖ్య ఆధార సిద్ధాంతంగా బావిస్తారు. పవిత్రత లేకుండా భక్తి యొక్క సిద్ధి ప్రాప్తించదు అని భావిస్తారు. ఎంత సమయం భక్తి చేస్తారో అంత సమయం అల్పకాలికంగానైనా పవిత్రతను పాటిస్తారు. పవిత్రతయే సిద్ధికి సాధనం అనే సిద్ధాంతాన్ని తప్పక నమ్ముతారు. ఇదేవిధంగా జ్ఞానం యొక్క ప్రతి సిద్ధాంతం లేదా ధారణ యొక్క మూల సిద్ధాంతాల గురించి బుద్ధితో ఆలోచించండి - ప్రతి సిద్ధాంతం సిద్ధికి ఏవిధంగా సాధనం అవుతుంది? దీని గురించి మననం

Created by Universal Document Converter

చేసే పని ఇస్తున్నాను. ఉదాహరణగా రెండింటి గురించి చెప్పాను కదా అదేవిధంగా మిగిలిన వాటి గురించి ఆలోచించండి.

మీరు విధి – విధాతగా కూడా అవుతున్నారు, సిద్ధి దాతగా కూడా అవుతున్నారు. అందువలనే భక్తులకు ఏ సిద్ధి కావాలో ఆ సిద్ధిని భిన్న భిన్న దేవతల ద్వారా పొందేటందుకు ఆయా దేవతను పూజిస్తారు. అంటే సిద్ధిదాత అయిన బాబా ద్వారా మీరు కూడా సిద్ధిదాతగా అవుతున్నారు. ఇలా స్వయాన్ని భావిస్తున్నారు కదా! ఎవరికైతే సర్వసిద్ధులు ప్రాప్తిస్తాయో వారే ఇతరులకు కూడా సిద్ధిని ఇచ్చేటందుకు నిమిత్తం కాగలరు. సిద్ధి అనేది తప్పు కాదు. ఎందుకంటే మీది రిద్ధి – సిద్ధి (మంత్రతంత్రాలు) కాదు. రిద్ధి – సిద్ధి అనేది అల్పకాలికంగా ప్రభావశాలిగా ఉంటుంది. కానీ మీది యదార్ధవిధి ద్వారా లభించే సిద్ధి. ఈశ్వరీయ విధి ద్వారా ఏ సిద్ధి ప్రాప్తిస్తుందో ఆ సిద్ధి కూడా ఈశ్వరీయసిద్ధి. ఎలా అయితే ఈశ్వరుడు అవినాశియో అలాగే ఈశ్వరీయ విధి మరియు సిద్ధి కూడా అవినాశి. రిద్ధి – సిద్ధి చూపించేవారు స్వయం కూడా అల్ప ఆత్మలు కనుక వారి సిద్ధి కూడా అల్పకాలికమైనది. కానీ మీది సిద్ధాంతం యొక్క విధి ద్వారా లభించే సిద్ధి. అందువలన అర్ధకల్పం స్వయం సిద్ధిస్వరూపంగా అవుతున్నారు మరియు మిగతా అర్ధకల్పం మీ సిద్ధాంతాల ద్వారా భక్తి ఆత్మలు శక్తిననుసరించి ఫలం యొక్క ప్రాప్తి లేదా సిద్ధిని పొందుతూ వచ్చారు. ఎందుకంటే భక్తీ శక్తి కూడా సమయానుసారంగా తక్కువవుతూ ఉంటుంది. సతోప్రధాన భక్తి యొక్క శక్తి భక్తి ఆత్మలకు సిద్ధి యొక్క అనుభూతిని ఈరోజుల్లో భక్తుల కంటే ఎక్కువగా చేసుకున్నారు. ఈ సమయంలో భక్తి తమోప్రధానంగా అయిపోయిన కారణంగా యదార్ధ సిద్ధాంతం లేదు, సిద్ధి కూడా లేదు.

మేము ఎవరు? అని ఇంత నషా ఉంటుందా! సదా ఈ శ్రేష్టస్వమానం యొక్క స్థితి అనే సీట్‌పై సెట్ అయ్యి ఉంటున్నారా? ఎంత ఉన్నతమైన స్థితి ఇది! ఎప్పుడైతే ఈ స్థితి అనే సీట్‌పై సెట్ అయ్యి ఉంటారో ఇక మాటిమాటికి అప్‌సెట్ (అలజడి) అవ్వరు. విధి – విధాత మరియు సిద్ధిదాత అంటే ఇది ఎంత ఉన్నతమైన పొజిషన్! ఎప్పుడైతే ఈ పొజిషన్‌లో స్థితులవుతారో ఇక మాయ అపోజిషన్ చేయదు (వ్యతిరేకించదు). సదా రక్షణగా ఉంటారు. అప్‌సెట్ అవ్వటానికి కారణం ఏమిటంటే – మీ శ్రేష్టస్థితి అనే సీట్ నుండి సాధారణ స్థితిలోకి వచ్చేస్తున్నారు. స్మృతిలో ఉండటం, సేవ చేయటం అనేది ఒక సాధారణ దినచర్యగా అయిపోతుంది. కానీ స్మృతిలో కూర్చున్నప్పుడు మీ యొక్క ఏదోక శ్రేష్టస్వమానమనే సీట్‌పై కూర్చోండి. మంచం మీద నుంచి లేవగానే లేదా రోజంతా స్మృతి స్థానంలో అంటే యోగం గదిలో లేదా బాబా గదిలో కూర్చోవటమే కాదు.

శరీరానికి యోగ్యమైన స్థానాన్ని ఎలాగైతే ఇస్తున్నారో అలాగే బుద్ధికి స్థితి అనే స్థానం ఇవ్వండి. బుద్ధికి మంచి స్థానాన్ని ఇచ్చానా? అని మొదట పరిశీలించుకోండి. ఈ సీట్ ద్వారా ఈశ్వరీయనషా స్వతహాగానే వస్తుంది. ఈరోజుల్లో కూడా కుర్చీ యొక్క నషా అని అంటారు కదా! మీకైతే మీ శ్రేష్టస్థితియే శ్రేష్ట ఆసనం. అప్పుడప్పుడు మాస్టర్ బీజరూపస్థితి అనే స్థానంలో సీట్‌పై సెట్ అవ్వండి. అప్పుడప్పుడు అవ్యక్తఫరిస్తా అనే సీట్‌పై సెట్ అవ్వండి. అప్పుడప్పుడు విశ్వకళ్యాణకారి స్థితి అనే సీట్‌పై సెట్ అవ్వండి. ఇలా ప్రతి రోజు రకరకాల స్థితులు అనే ఆసనంపై లేదా సీట్‌పై సెట్ అయి కూర్చోండి.

Created by Universal Document Converter

ఒకవేళ ఎవరికైనా సీట్‌లో సెట్ అవ్వకపోతే మాటిమాటికి కదులుతూ ఉంటారు కదా - అప్పుడప్పుడు ఇలా, అప్పుడప్పుడు అలా కదులుతూ ఉంటారు. అలాగే ఇక్కడ కూడా బుద్ధి అలజడిలోకి ఎప్పుడు వస్తుందంటే, సీట్‌పై సెట్ అవ్వలేనప్పుడే. మేము ఇటువంటి వాళ్ళం, అటువంటి వాళ్ళం అని అందరికీ తెలుసు. మీరెవరు? అని ఇప్పుడు అడిగినా కానీ చాలా పెద్ద జాబితా తీస్తారు. కానీ మీరు ఏదైతే తెలుసుకున్నారో ఆవిధంగా ప్రతి సమయం స్వయాన్ని భావించండి. కేవలం తెలుసుకోవటంకాదు, భావించండి. ఎందుకంటే తెలుసుకోవటం ద్వారా నేను ఫలానా అని సూక్ష్మంగా సంతోషం ఉంటుంది కానీ భావించటం ద్వారా శక్తి వస్తుంది మరియు భావించి నడవటం ద్వారా నషా ఉంటుంది. ఏ పదవిలో ఉన్నవారైనా వారి సీట్లో సెట్ అయి ఉన్నంతసేపు వారికి ఆ పదవి యొక్క శక్తి ఉంటుంది కదా! సీట్ నుండి సాధారణస్థానానికి వచ్చేసినప్పుడు సంతోషం ఉంటుంది కానీ శక్తి ఉండదు. కనుక తెలుసుకుంటున్నారు కానీ ఆవిధంగా భావించి నడవండి. సీట్‌పై సెట్ అయి ఉన్నానా లేదా సాధారణస్థితికి క్రిందికి వచ్చేసానా? అని మాటిమాటికీ మిమ్మల్ని మీరు అడగండి లేదా పరిశీలించుకోండి.ఇతరులకు సిద్ధినిచ్చే వారు స్వయం యొక్క ప్రతి సంకల్పం, ప్రతి కర్మలో తప్పక సిద్ధిస్వరూపంగా ఉంటారు, దాతలుగా ఉంటారు. ఎంత పురుషార్ధం చేస్తున్నామో లేదా శ్రమ చేస్తున్నామో అంత సిద్ధి కనిపించటంలేదు లేదా యోగంలో స్మృతి యొక్క అభ్యాసం ఎంత చేస్తున్నామో అంత సిద్ధి అనుభవం అవ్వటంలేదు అని సిద్ధిదాత అయిన వారు ఎప్పుడూ అనరు. ఇలా అవుతుంది అంటే సీట్‌పై సెట్ అయిన విధి యదార్ధంగా లేదు అని అర్ధం అవుతుంది.

ఇది మనోహర జ్ఞానం, మనోహర అనుభూతి స్వతహాగానే బద్ధకాన్ని పోగొడుతుంది. మామూలుగా అయితే నిద్ర రాదు కానీ యోగంలో తప్పకుండా నిద్ర వచ్చేస్తుంది అని కొంతమంది అంటారు కదా! ఎందుకలా జరుగుతుంది? అది అలసట కాదు; మనోహర పద్ధతిలో మరియు స్వతహాగా బుద్ధిని సీట్‌పై సెట్ చేయటంలేదు. కేవలం ఒకే రూపంతో కాదు, రకరకాల రూపాలతో బుద్ధిని సెట్ చేయండి. ఒకే వస్తువుని రకరకాల రూపాలుగా మార్చి ఉపయోగించుకుంటే మనస్సు ఆనందంగా ఉంటుంది. ఎంత గొప్ప వస్తువైనా కానీ ఒకే వస్తువుని మాటిమాటికి తింటూ, చూస్తూ ఉంటే ఏమౌతుంది? అలాగే బీజరూపిగా అవ్వండి కానీ అప్పుడప్పుడు లైట్‌హౌస్ రూపంలో, అప్పుడప్పుడు మైట్‌హౌస్ రూపంలో, అప్పుడప్పుడు వృక్షంపై బీజం రూపంలో, అప్పుడప్పుడు సృష్టిచక్రం టాప్‌పై నిల్చుని అందరికీ శక్తినివ్వండి. రకరకాల బిరుదులు ఏవైతే లభిస్తున్నాయో రోజూ ఆ రకరకాల బిరుదులను అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు కంటి రత్నాలుగా అయి బాబా యొక్క నయనాలలో ఇమిడి ఉన్నాను అనే స్వరూపాన్ని అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు మస్తకమణి అయి, అప్పుడప్పుడు హృదయసింహాసనాధికారి... ఇలా రకరకాల స్వరూపాలను అనుభవం చేసుకోండి. బిన్నవిభిన్నంగా అనుభవం చేసుకుంటే మనోహరంగా అనిపిస్తుంది. బాప్‌దాదా రోజూ మరళీలో రకరకాల బిరుదులు ఇస్తారు; ఎందుకు ఇస్తారు? ఆ సీట్‌పై సెట్ అయిపోండి మరియు మధ్యమధ్యలో తప్పక పరిశీలన చేసుకుంటూ ఉండండి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - మర్చిపోతున్నారు. 6 గంటలు, 8 గంటలు గడిపేస్తున్నారు తర్వాత ఆలోచిస్తారు. అందువలన సగం రోజు గడిచిపోయింది అని ఉదాశీనం అయిపోతున్నారు. ఎప్పుడైనా కానీ విధి విధాత మరియు సిద్ధి దాతగా అయి విశ్వాత్మల కళ్యాణం చేయగల స్వతహా అభ్యాసం అయిపోవాలి. అర్ధమైందా! మంచిది.

Created by Universal Document Converter

నలువైపుల ఉన్న సేవ యొక్క ఉత్సాహ,ఉల్లాసాలలో ఉండేవారందరికీ, సదా ఒకే బాబా యొక్క స్నేహంలో లీనమై ఉండేవారికి, సదా ప్రతి కర్మలో శ్రేష్టవిధి ద్వారా సిద్ధిని అనుభవం చేసుకునేవారికి, సదా స్వయాన్ని విశ్వకళ్యాణకారిగా అనుభవం చేసుకుని ప్రతి సంకల్పం ద్వారా, మాట ద్వారా శ్రేష్టకళ్యాణం యొక్క భావన మరియు శ్రేష్టకామన ద్వారా సేవలో బిజీగా ఉండేవారికి, ఇలా బాబా సమానంగా సదా అలసిపోని సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మనోభిరాముడైన బాబా యొక్క హృదయసింహాసనాన్ని జయించిన మనస్సుకి ప్రియమైన పిల్లల యొక్క గుర్తులు.....23-3-88

శ్రేష్టకర్మల యొక్క గతిని చెప్పే మనోభిరాముడైన బాప్‌దాదా తన మనస్సుకి ప్రియమైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు మనోభిరాముడైన బాబా తన మనస్సుకి ప్రియమైన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మనోభిరాముడైన బాబా ప్రతి ఒక మనస్సుకి ప్రియమైన వారి యొక్క అంటే ఎవరి మనస్సులో సదా మనోభిరాముని యొక్క స్మృతి అనే మధురపాట స్వతహాగానే మ్రోగుతూ ఉంటుందో అటువంటి ప్రియులు మనోభిరాముడైన బాబా యొక్క మనస్సుని తమ స్నేహమనే పాటతో గెలుచుకునేవారు. మనోభిరాముడైన బాబా కూడా అటువంటి పిల్లల గుణాలను పాడతారు. బాబా హృదయాన్ని జయించిన వారు స్వతహాగానే మాయను, విశ్వాన్ని కూడా జయించగలరు. హద్దులోని రాజ్యసంహాసనాన్ని గెలుచుకోవటం అంటే సింహాసనాధికారిగా అవ్వటం. అలాగే ఎవరైతే బాబా యొక్క హృదయసింహాసనాన్ని గెలుచుకుంటారో వారు స్వతహాగానే సదా సింహాసనాధికారిగా ఉంటారు. వారి హృదయంలో సదా బాబా ఉంటారు మరియు బాబా హృదయంలో ఆవిధమైన విజయీపిల్లలు ఉంటారు.ఇలా హృదయాన్ని జయించిన పిల్లలు శ్వాస, శ్వాసలో అంటే ప్రతి సెకను బాబా మరియు సేవ తప్ప మరే పాట పాడరు. సదా ఒకే పాట పాడతారు, నా బాబా మరియు నేను బాబా వాడిని. అటువంటి వారినే మనోభిరాముడైన బాబా యొక్క హృదయసింహాసనాన్ని గెలుచుకున్న ప్రియమైన పిల్లలు అని అంటారు.

బాప్‌దాదా ప్రతి ఒక ప్రియపిల్లల మధురపాట వింటూ ఉంటారు, రకరకాల పాటలు పాడుతున్నారా లేదా ఒకే పాట పాడుతున్నారా?అని. అప్పుడప్పుడు కొంతమంది తమ బలహీనతల యొక్క పాట కూడా పాడుతున్నారు మరియు అప్పుడప్పుడు బాబా పాట పాడడానికి బదులు తమ పాటను కూడా పాడుతున్నారు. బాబా యొక్క మహిమతో పాటు తమ మహిమ కూడా చేసుకుంటున్నారు. బాబాలోనే మీరు అంటే బాబా యొక్క మహిమలోనే మీ మహిమ ఉండనే ఉంది. యదార్ధమైన పాట అంటే బాబా యొక్క పాట పాడటమే శ్రేష్టమైన పాట. హృదయసింహాసనాన్ని జయించిన పిల్లల యొక్క ప్రతి అడుగులో, దృష్టిలో, మాటలో, సంబంధ, సంపర్కంలో ప్రతి ఒక్కరికీ బాబాయే కనిపిస్తారు. నోరు వారిదే కానీ శక్తిశాలి స్నేహపూర్వక

Created by Universal Document Converter